క్లుప్తంగా

ఘనంగా సీత్లా పండుగ

చింతపల్లి : మండలంలోని ధైర్యపురితండాలో గురువారం గిరిజన సంప్రదాయ పండుగ అయిన సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గిరిజనులు సంప్రదాయ నృత్యాలు చేస్తూ దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా బండారు అనిల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలోని సుందర్‌నగర్‌లో మండుచున్న అగ్ని చర్చిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశం ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా ఆనంద్ పాల్, సిల్వీ, ఉపాధ్యక్షులుగా యాకోబు, సెక్రటరీగా క్రీస్తు దాసు, జాయింట్ సెక్రటరీగా జయరాజ్, కోశాధికారిగా దున్న యోహారె, ముఖ్య సలహాలదారులుగా డెవిడ్‌రాజు, జాన్సన్, కన్వీనర్‌లుగా సుదర్శన్, పాల్‌రాజ్, దావీద్, నేహేమియ, జీవరత్నం, నతనేయేలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పెద్దఅడిశర్లపల్లి : మౌలికవసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జెడ్పీ నిధుల నుంచి రూ.2 లక్షల వ్యయంతో మంజూరైన బోరు మోటారును ఆమె ప్రారంభించి మాట్లాడారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏవీరెడ్డి, కాంగ్రెస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు నాయకులు పల్లె సత్యనారాయణ, మాదా గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, ధర్మారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆమటి శివ, సహదేవుడు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర ఎస్‌ఐగా అజ్మీరా రమేష్

పెద్దవూర : పెద్దవూర ఎస్‌ఐగా అజ్మీరా రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా హెడ్‌క్వార్టర్‌లో వీఆర్ విధులు నిర్వర్తిస్తున్న అజ్మీరా రమేష్ బదిలీపై పెద్దవూరకు వచ్చారు. ఇక్కడ ఎస్‌ఐగా పని చేసిన పచ్చిపాల పరమేష్ బదిలీపై సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం అందించాలని సూచించారు.

బాలికావిద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం

గుర్రంపోడు : బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొప్పోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో 9 మరియు 10 తరగతుల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, సింగిల్‌విండో డైరెక్టర్ పానుగోటి అర్జున్‌రావు, తన్నీర్ నాగేశ్వర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదెలు మృతి

హాలియా : విద్యుదాఘాతంతో రెండు పాడిగేదెలు మృతి చెందాయి. ఈ సంఘటన అనుముల మండలంలోని పుల్లారెడ్డిగూడెంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మోసపురి నాగమణికి చెందిన రెండు పాడిగేదెలు బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని వాగు వద్దకు మేత కోసం వెళ్లాయి. ఈ క్రమంలో గేదెలు మేత మేసుకుంటూ వాగులో ఉన్న విద్యుత్ స్టాటర్ తాకడంతో విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పేద కుటుంబానికి చెందిన నాగమణికి పాడిగేదెలే జీవనాధారంగా జీవిస్తుంది. విద్యుత్ షాక్‌తో పాడిగేదెలు మృతి చెందడం వల్ల బాధితురాలు కన్నీరుమున్నీరుగా విలపించారు. తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు

వరద బాధితులకు విరాళాలు సేకరణ

మాడుగులపల్లి : రాష్ట్రంలో ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. రూ. 4,350 దాతల నుంచి సేకరించి జిల్లా కేంద్రానికి పంపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ పుల్లెంల శ్రీకర్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని గుడిపల్లి, పెద్దఅడిశర్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ నర్సింహారెడ్డి, సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్


మిర్యాలగూడ : యాద్గార్‌పల్లిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి


త్రిపురారం : సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్


దేవరకొండ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

తిపురారం : రైతుల కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. గత ఎన్నికల హామీల్లో భాగంగా సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయాలని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, మండల బీఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, నరేందర్, జిల్లా నాయకులు జానయ్య, నగిరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు రవి, నాగరాజు,అవిరెండ్ల సైదులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు బంధు సమితి మండల జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. అదేవిధంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, యాదమ్మశ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, మహేష్‌నాయుడు, వినోద్, సాయి, అబ్దుల్లా పాల్గొన్నారు.

చింతపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై గురువారం మండల కేంద్రంతో పాటు కుర్మేడు, మాల్ ప్రధాన కూడళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రావు, శ్రీశైలం, రవి పాల్గొన్నారు.

దేవరకొండ : రైతులకు రుణమాఫీ ప్రకటించనందుకు బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, సురేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్‌అలీ, నాయకులు రాజు, దేవేందర్, కృష్ణ , రయిస్, జయప్రకాష్, శ్రీను నాయక్, సైదులు, ప్రదీప్, బాలు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, మాజీ ఎంపీపీ కురాకుల మంగమ్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని దేవరకొండ పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని పీ ఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మన్లు ఛైర్మన్‌లు వల్లపురెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, ఉన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణలో రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, మునిరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, రామలింగయ్య, శ్రీకర్, శివాజీ, పెద్దులు, శశిధర్‌రెడ్డి, రాకేష్ ఉన్నారు.

కొండమల్లేపల్లి : రైతు రుణమాఫీపై సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు, రైతులు కొండమల్లేపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దస్రూనాయక్, నాయకులు కేసాని లింగారెడ్డి, గంధం సురేష్, తులసిరాం, రావుల వెంకటయ్య, కొడిదాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : చందంపేట, నేరెడుగొమ్ము మండల కేంద్రాల్లో రైతు రుణమాఫీ ప్రకటించడంపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, బాలునాయక్‌లు, ముత్యాలమ్మ, అనంతగిరి, రవికుమార్, నెహ్రూ, రవి, చినబాలయ్య, రాములు, మమ్ము, విక్రమాచారి, శ్రీను, బాలయ్య పాల్గొన్నారు.

గుర్రంపోడు : రైతులకు లక్షరూపాయల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

హాలియా : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడానికి నిర్ణయం తీసుకోవడంపై బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి సర్పంచ్ మాలే వెంకట్‌రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వెంకటేశం, వెంకటచారి, జానారెడ్డి, శేఖర్ ఉన్నారు.

నిడమనూరు: రైతు రుణ మాఫీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. అలాగూ నిడమనూరు పీఏసీఎస్ వద్ద కేసీఆర్ ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ వి అంజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు చిన్న వెంకటేశ్వర్లు, కేశబోయిన జానయ్యగౌడ్, ఆంజనేయులు, సీఈఓ జానయ్య, నాయకులు పాల్గొన్నారు.

డిండి : సీఎం కేసీఆర్ రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయడంపై గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్ధన్‌రావు, ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్,సర్పంచ్ సాయమ్మ కాశన్న, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గిరమోని శ్రీను, శ్రీనివాసరావు, జహంగీర్, ఖలీం, భగవంత రావు,జంగారెడ్డి ,జైపాల్, బాషీదు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : రైతు రుణ మాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాబయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లి : రైతు రుణమాఫీ ప్రకటించడంతో మండలంలోని మొల్కపట్నం, శెట్టిపాలెం, వేములపల్లి, రావులపెంట గ్రామాల్లోని రైతులతో కలసి పొలాల మధ్య సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ మల్లయ్యయాదవ్, మండల రైతు కన్వీనర్ మాలి శంకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మునీశ్వర్, జానకిరాములు, యాదగిరి, పాపిరెడ్డి, రాములు, మల్లయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.


చింతపల్లిలో..


హాలియాలో..


చందంపేటలో..


మాడుగులపల్లిలో ..

దేవరకొండ తహసీల్దార్‌గా సంతోష్‌కిరణ్



దేవరకొండ : దేవరకొండ తహసీల్దార్‌గా సంతోష్‌కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన రాజు పదోన్నతి పొంది బదిలీపై శంషాబాద్‌కు వెళ్లారు. ఆయన స్థానం లో సూర్యాపేట జిల్లా అనంతగిరిలో తహసీల్దార్‌గా పని చేస్తున్న సంతోష్‌కిరణ్ బదిలీపై దేవరకొండకు వచ్చారు. నూ తనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మాడుగులపల్లి తహసీల్దార్‌గా జమీరుద్దీన్



మాడుగులపల్లి : మాడుగులపల్లి మండల తహసీల్దార్‌గా ఎస్‌కే జమీరుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన అర్చన నాలుగు నెలల కిందట చండూరుకు బదిలీపై వెళ్లింది. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది జమీరుద్దీన్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పీఏపల్లి తహసీల్దార్‌గా అండాలు

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి తహసీల్దార్‌గా అండాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

త్రిపురారం తహసీల్దార్‌గా జయశ్రీ



త్రిపురారం : మండల తహసీల్దార్‌గా వజ్రాల జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో త్రిపురారం తహసీల్దార్‌గా ఇక్కడ పని చేసిన కేసీ ప్రమీలాను నాగర్ కర్నూల్ జిల్లాకు ప్రభుత్వం బదిలీ చేసింది

తిరుమలగిరి తహసీల్దార్‌గా యాదగిరి



తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి(సాగర్) మండల నూతన తహసీల్దార్‌గా పి.యాదగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన పాండు నాయక్ బదిలీపై హైదరాబాద్ వెళ్లగా సూర్యాపేట జిల్లా మోతే మండల తహసీల్దార్‌గా పనిచేస్తున్న యాదగిరి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

కాంగ్రెస్ పోరాట ఫలితమే రైతు రుణమాఫీ

మిర్యాలగూడ : కాంగ్రెస్ చేసిన పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరంగల్ బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీకి భయపడి సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, వేములపల్లి ఎంపీపీ సునీత, డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీను, అర్జున్ నాయకులు పగిడి రామలింగయ్య, కిరణ్, సాయి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రుణాల్‌రెడ్డి, రవినాయక్, జాని, రామకృష్ణ, నరసింహారెడ్డి, వెంకన్నయాదవ్, నాగునాయక్, సిద్దునాయక్, ఇంద్రకుమార్, వెంకటేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, మస్తాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ : మాట్లాడుతున్న బీఎల్ఆర్

ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభివృద్ధి సాధించాలి


త్రిపురారంలో తొలిమెట్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాలాజీ నాయక్

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభివృద్ధి సాధించి విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే నాణ్యమైన విద్యను అందించాలని త్రిపురారం ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో అర్థవంతమైన బోధన ప్రక్రియ రూపొందించి విద్యార్థులకు తెలుగు, ఆంగ్లము, గణితంపై పట్టు సదించేవిధంగా బోధన ఉండాలన్నారు మండల నోడల్ అధికారి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, రిసోర్స్ పర్సన్ మల్లయ్య, మధుకుమార్, హనుమాన్ నాయక్, పంతులు పాల్గొన్నారు.

532 మంది వీధి వ్యాపారులకు ఆర్థిక సాయం

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గల కాలనీలలోని 532 మంది వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున గురువారం వివిధ బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందజేశారు. దీంతో పాటు స్వానిధిసే సమృద్ధి అనే స్కీమ్‌కింద వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తూ బాండ్‌లను నందికొండ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి చేతుల మీదుగా వివిధ బ్యాంకుల మేనేజర్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తప్పని సరి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ రిసోర్స్ పర్సన్స్ మరియు 130మంది వీధి వ్యాపారులు హాజరయ్యారు.


బ్యాంకుల మేనేజర్లు, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి


ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో భూ ఆక్రమణకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఆ కాలనీ వాసులు ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ కాలనీ వాసులు స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు కాజేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో ఏర్పాటు చేశారని ఆ సమయంలో వివిధ అవసరాల కోసం ఉంచిన ఖాళీ భూములపై అధికార పార్టీ నాయకులు కన్నేశారని, నకిలీ పత్రాలు పెట్టి అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సిద్దు నాయక్, అంబటి వెంకటక్రిష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, లక్ష్మారెడ్డి, భూపతిరెడ్డి, సత్యం, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు మానుకోవాలి

డిండి : బీఆర్ఎస్ పార్టీ జిజిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌పై పలువురు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. గురువారం వచ్చే అసెంబ్లీలో ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రవీంద్రకుమార్ వద్దని చేసిన తీర్మానాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. నీటిపారుదుల శాఖ కార్యాలయంలో రుద్రాయగూడెంలో ఏర్పాటు చేసిన అసమ్మతి సమావేశానికి హాజరైన పలురువురు విలేకరులతో మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన ఒక నాయకుడు తన వ్యవసాయ పొలలంలో దావత్ ఉందని ఆహ్వానిస్తే వెళ్లామని కొందరు, సర్పంచ్‌ల సమస్యలపై మాట్లాడుదామని పిలిచితేనే వెళ్లామని మరికొందరు పేర్కొన్నారు. దేవరకొండ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజకీయ గ్రూప్ సమావేశమని అక్కడికి చేరుకున్న తర్వాతానే తమకు తెలిసిందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు చింతపల్లి పుల్లయ్య, రాజేందర్‌రెడ్డి, బొజ్జ రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణారావు, బాలకృష్ణ, కుర్మారెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, మాధవయ్య ఉన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

త్రిపురారం : పిల్లల్లో నులి పురుగుల నియంత్రణకు వైద్య సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలని త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ సూచించారు. గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ నాయక్‌తో కలిసి విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోఆప్షన్ హుస్సేన్, లలిత కుమారి, నీలావతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేస్తున్న డాక్టర్


త్రిపురారంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ అనుముల పాండమ్మ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఈదులగూడెం ప్రభుత్వ పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, డాక్టర్ నితిన్‌లు విద్యార్థులకు నులిపురుగుల మందులను వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి, ఏఎన్‌ఎం విజయ, అంగన్‌వాడీ టీచర్ బొందు పార్వతి, ఆశావర్కర్లు నవ్య ఉన్నారు.

పెద్దవూర : నులిపురుగుల నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందించిన అల్బెండజోల్ మాత్రలను గురువారం మండల వైద్యాధికారి నగేష్ స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చందంపేట : నేరెడుగొమ్ము, చందంపేట మండలాల్లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చందులాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. చందంపేటలోని కేజీబీవీ , నేరెడుగొమ్ము ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చందంపేట ఎంపీపీ పార్వతీ, జెడ్పీటీసీ బుచ్చి, కేతావత్ బాలునాయక్. నాయకులు అనంతగిరి, పీఏసీఎస్ చైర్మన్ చినబాలయ్య, వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ, రాములు, లింగయ్య, జ్యోతి, పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ విద్యాలయంలో విద్యార్థులకు ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఉషారాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్ రాణి, అసిస్టెంట్ పి.రవి, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్‌లు ఆల్బెండజోలు మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, ఎంపీడీఓ మహ్మద్, వివిధ గ్రామాల సర్పంచులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులున్నారు.

మిర్యాలగూడ టౌన్ : ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలందరికీ నులిపురుగుల నివారణకు ఆల్బెండజోలు మాత్రలు తప్పని సరిగా వేయాలని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నులిపురుగుల మాత్రల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్‌రెడ్డి, వైద్యాధికారి మోహిద్, ఏడుకొండలు, హెచ్‌ఎం సత్యపాల్, సిబ్బంది రేణుక, వీరయ్య, అరుణ్, ఆశ వర్కర్లు అరుణ, రాజేశ్వరీ ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోషియేషన్ భవనంలో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, బీఆర్‌టీయూ జిల్లా నాయకులు అంజయ్య, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి.సయ్యద్, నాయకులు రామ్మూర్తి, లక్ష్మీనారయణ, చాంద్‌పాష తదితరులున్నారు.

నిరుపేదలకు ఏకే ఫౌండేషన్ చేయూత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నిరుపేదలకు చేయూతనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఏకె పౌండేషన్‌ను స్థాపించినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాల్‌తండాకు చెందిన దివ్యాంగురాలు జటావత్ సైదమ్మకు వీల్‌చైర్, అలాగే బట్టువెంకన్నబావి తండాలో జటావత్ సక్రు ఇల్లు షాట్ సర్క్యూట్‌తో దగ్ధమై సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబానికి అర క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అనిల్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వామి నాయక్, మాజీ సర్పంచ్ పంతులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జయరాం నాయక్, గ్రామస్తులు వాల, ప్రకాశ్, తులసిరాం, వెంకట్రాం, ఆకాశ్, మంగుత, పాల్గొన్నారు.


దివ్యాంగురాలు సైదమ్మకు వీల్‌చైర్ అందజేస్తున్న అనిల్‌కుమార్